మీ ఆత్మీయులలో... స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

45 వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 06-02-2022 | VIJAYABHANU DAILY ✶ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 118 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# ప్రపంచస్థాయి పరిశోధనలకు వేదికగా భారత్

- వాతావరణ మార్పులు తట్టుకునే వంగడాలు సృష్టించాలి
- ఇక్రిశాట్ పరిశోధనలు ప్రపంచానికి కొత్త దారి చూపాలి
- ఇక్రిశాట్ 50 వసంతాల లోగో, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని మోదీ



హైదరాబాద్ : ప్రపంచస్థాయి పరిశోధనలకు భారత్ వేదికగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. నగరంలోని ఇక్రిశాట్ స్వర్ణోత్సవాల్లో మోదీ పాల్గొన్నారు. ఇక్రిశాట్ పరిశోధనలు ప్రపంచానికి కొత్తదారి చూపించాలి. పంటకాలం తక్కువగా ఉండే వంగడాల సృష్టి మరింత జరగాలి. వాతావరణ మార్పులు తట్టుకునే వంగడాలు సృష్టించాలి అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇక్రిశాట్ స్వర్ణోత్సవాల వేడుకల్లో మోదీ పాల్గొని ప్రసంగించారు. ఇక్రిశాట్ స్వర్ణోత్సవాలకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. వసంత పంచమి రోజు స్వర్ణోత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. 50 ఏండ్లుగా మీరు చేస్తున్న పరిశోధనలకు అభినందనలు. వచ్చే 50 ఏండ్లు మరిన్ని పరిశోధనలు జరగాలి. ఐదు దశాబ్దాల కాలంలో భారత్ ఆహార సమృద్ధి సాధించింది. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ ఉత్పాదకత సాధించాలి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పంటల దిగుబడి గణనీయంగా ఉంది. ఇక్రిశాట్ పరిశోధనలు ప్రపంచానికి కొత్తదారి చూపించాలి. పంటకాలం తక్కువగా ఉండే వంగడాల సృష్టి మరింత జరగాలి. వాతావరణ మార్పులు తట్టుకునే వంగడాలు సృష్టించాలి. తెలుగు రాష్ట్రాల్లో సాగు విస్తీర్ణం పెరిగేందుకు ఇక్రిశాట్ పరిశోధనలు దోహదపడుతాయి. భారత్‌లో 80 శాతం మంది చిన్న కమతాల రైతులు ఉన్నారు. దేశంలో చిన్న రైతులు సంక్షోభం ఎదుర్కొంటున్నారు. చిన్న రైతుల సాగు వ్యయం తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. పంటల దిగుబడిపై వాతావరణ మార్పులు తీవ్ర ప్రభావం చూపిస్తాయి. దేశ వ్యవసాయ రంగ బలోపేతానికి శాస్త్రవేత్తలు మరింత కృషి చేయాలి. భారత్‌లో 6 రుతువులు, 15 రకాల వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. భారత్‌లో 50 వరకు ఆగ్రో క్లైమేట్ జోన్లు ఉన్నాయి. దేశంలోని 170 జిల్లాల్లో కరువు పరిస్థితులు ఉన్నాయి. ఈ బడ్జెట్ సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చాం. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం పెంచుతున్నాం. డిజిటల్ అగ్రికల్చర్ పెంచాలనే లక్ష్యంతో ఉన్నాం. సాగులో డ్రోన్ల వినియోగం పెంచేందుకు నిధులు కేటాయించాం.

సాగు భూముల వివరాలను డిజిటలైజ్ చేశాం

తరువాయి 2లో..



## రామానుజాచార్యుల బోధనలు ప్రపంచానికి దారి చూపిస్తాయి

### రామానుజాచార్యుల విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోదీ




హైదరాబాద్: జగద్గురు రామానుజాచార్యుల బోధనలు అనుసరణీయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ముచ్చింతల్‌లో నిర్మించిన 216 అడుగుల ఎత్తయిన రామానుజాచార్యుల విగ్రహాన్ని ప్రధాని మోదీ వసంత పంచమి పర్వదినం సందర్భంగా ఆవిష్కరించి జాతికి అంకితం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఇక్కడ 108 దివ్య క్షేత్రాలను దర్శించుకున్నానన్నారు. దేశమంతా తిరిగి దేవాలయాలు చూసిన అనుభూతి కలిగిందని వివరించారు. గురువు వల్లే మనిషి జ్ఞానం వికసిస్తుందని చెప్పారు. రామానుజాచార్యుల విగ్రహం జ్ఞానం, ధ్యానానికి ప్రతీకగా పేర్కొన్నారు. రామానుజుడు 11వ శతాబ్దంలోనే మానవ కల్యాణం గురించి ఆలోచించారని తెలిపారు. చినజీయర్‌స్వామి తనతో విష్వక్సేనేష్టి యజ్ఞం చేయించారని వెల్లడించారు. విష్వక్సేనేష్టి యజ్ఞఫలం 130 కోట్ల ప్రజలకు అందాలని ఆకాంక్షించారు. "రామానుజాచార్యులు అంధ విశ్వాసాలను పారదోలారు.

రామానుజుడి విశిష్టాద్వైతం మనకు ప్రేరణ. భక్తికి కులం, జాతి లేదని రామానుజాచార్యులు చాటి చెప్పారు. రామానుచార్యులు దళితులకు ఆలయ ప్రవేశం చేయించారు.

మనిషికి జాతి కాదు.. గుణం ముఖ్యమని లోకానికి చాటారు. రామానుచార్యుల సమతా సూత్రం మన రాజ్యాంగానికీ స్ఫూర్తి.

తరువాయి 2లో..



# ఫిట్‌మెంట్ 23 శాతమే..

## హెచ్‌ఆర్‌ఏ స్లాబులపై కొత్త ప్రతిపాదనలు

### ఉద్యోగ సంఘాల నేతలకు తేల్చి చెప్పిన మంత్రుల కమిటీ




అమరావతి: ఉద్యోగ సంఘాలతో మంత్రుల కమిటీ చర్చలు కొనసాగుతున్నాయి. హెచ్‌ఆర్‌ఏ స్లాబులపై కొత్త ప్రతిపాదనలను మంత్రుల కమిటీ ఉద్యోగ సంఘాల నేతల ముందు ఉంచింది. 50 వేల లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ. 10 వేల సీలింగ్‌తో 8 శాతం హెచ్‌ఆర్‌ఏ, 2 లక్షల్లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ. 10 వేల సీలింగ్‌తో 9.5 శాతం, 10 లక్షల్లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ. 15 వేల సీలింగ్‌తో 13.5 శాతం, 25 లక్షల్లోపు జనాభా ఉన్నా ప్రాంతాల్లో రూ. 20 వేల సీలింగ్‌తో 16 శాతం, సచివాలయం, హెచ్‌వోడీ కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులకు రూ. 23 వేల సీలింగ్‌తో 24 శాతం ఇస్తామని మంత్రుల కమిటీ పేర్కొంది. ఫిట్‌మెంట్‌ను 23 శాతమే ఇస్తామని తేల్చి చెప్పినట్లు సమాచారం.

ఐఆర్‌ను రికవరీ చేయబోమని, మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 25 వేలను ఇచ్చేందుకు మంత్రుల కమిటీ అంగీకారం తెలిపింది. ఐదేళ్లకోసారి పీఆర్సీని అమలు చేసేందుకు

తరువాయి 2లో..

## అర్హత కలిగిన లబ్ధిదారులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ

### జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున



విశాఖ క్రైం ( విజయభాను న్యూస్) :అర్హత కలిగిన లబ్ధిదారులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున స్పష్టం చేసారు. ఐటిడిఏ, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో ఆయన విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయం నుండి 7వ డి ఎల్ సిపై శనివారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టంలోని నిబంధనల మేరకు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. పాడేరు మండలంలో 2800 వ్యక్తిగత క్లైములకు 3890 ఎకరాలకు ఆమోదం తెలిపారు. అనకాపల్లి డివిజన్ పరిధిలో 20 వ్యక్తిగత క్లైములకు 35.77 ఎకరాల పంపిణీ చేయడానికి జిల్లా కలెక్టర్ ఆమోదించారు. పాడేరు డివిజన్ లోని డుంబ్రిగుడ, పాడేరు మండలాల్లో 64 కమ్యూనిటీ క్లైములకు 8789.30 ఎకరాలు

తరువాయి 2లో..

## అపోలో ఛైర్మన్ ప్రతాప్ సి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్



అమరావతి: అపోలో ఆస్పత్రుల వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ప్రతాప్ సి. రెడ్డికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 'వైద్యరంగంలో ఆధునిక భారత ఆరోగ్య సంరక్షణ రూపశిల్పిగా పరిగణించబడుతున్న ప్రతాప్ సి. రెడ్డికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఎల్లప్పుడూ ఆయన సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నట్లు' పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం వైఎస్ జగన్ శనివారం ట్వీట్ చేశారు.




# దొడ్డి కిరణ్ కు ఈ నెల 17 వ వరకు రిమాండ్..



విశాఖ క్రైం ( విజయభాను న్యూస్) : గత నెల 27 న నరవ రెవెన్యూ గ్రామం సత్తి వానిపాలెంలో ఆక్రమణల తొలగింపు నకు రెవెన్యూ సిబ్బంది వెళ్ళగా వారిపై దాడికి యత్నించిన దొడ్డి కిరణ్ కు ఈ నెల 17 వ వరకు కోర్టు రిమాండ్ విధించినట్లు విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ మనీష్కుమార్ సిన్హా వెల్లడిం చారు. ఈమేరకు పోలీసు కమిషనరేట్ లో శనివారం మీడియా సమావేశంలో సీ.పి వివరాలు వెల్లడించారు. ఘటనలో ప్రధాన నిందితుడు దొడ్డి కిరణ్ అతని అనుచరుల పాత్ర వుందన్నారు. కిరణ్ డ్రైవర్ పవన్ సహా నలుగుర్ని వెంటనే పోలీసులు అరెస్ట్ చేసామన్నారు. దొడ్డి కిరణ్ పరారవ్వగా పోలీసులు ప్రత్యేక బృందాలు గాలించాయన్నారు. ఏపి 39 హెచ్ .యు 2345 వాహనంలో నిందితుడు పరారు కాగా సీసీ కెమెరా ద్వారా వాహనం గుర్తించమన్నారు . దింతో వారణాసి, రుషికేశ్ నుంచి కాశ్మీరు వెళ్తుండగా పంజాబ్ కోషియా పూర్ లో నిందితుడ్ని పోలీసులు పట్టుకున్నారని పెర్కొన్నారు. ఈ కేసులో ఆరుగురి పాత్ర ఉన్నట్టు తేలిందని తెలిపారు. ఈ కేసులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని స్పష్టం చేశారు.

## వాలంటియర్స్ కు నియామక పత్రాలు అందజేత ...



కంచరపాలెం (విజయభాను న్యూస్) : ఇటివలే జీవీఎంసీ 51 వ వార్డు లో నూతనంగా నియమితులైన వాలంటియర్స్ కు వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ శనివారం వాలంటియర్స్ కు నియామక పత్రాలు అందజేసారు. 287 సచివాలయం లో మంగాదేవి, రాజమ్మ, 286 సచివాలయంలొ రేవతి మరియు 290 సచివాలయంలో అనిల్ కుమార్, 291 సచివాలయంలో లక్ష్మి నియమితులైనట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ కోటి , భాను చంద్ర , పవన్, వైసీపీ నాయకులు వై. వరలక్ష్మి, శ్యామ్, బాను, రాణి, గణేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగిని కత్తితో బెదిరించి దారి దోపిడీ...

కంచరపాలెం (విజయభాను న్యూస్) : మత్తులో ఆరుగురు యువకులు ఓ బ్యాంకు ఉద్యోగిని కత్తితో బెదిరించి దారి దోపిడీకి పాల్పడ్డారు. కంచరపాలెం జాతీయ రహదారి సమీపంలో శనివారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటు చేసుకుంది. మాధవధార, వుడా కాలనీలో ప్రాంతానికి చెందిన జీ గణేష్ (35) ద్వారకా నగర్ లోని బ్యాంకులో ప్రైవేట్ గా పని చేస్తున్నాడు. ఇదిలా వుండగా శుక్రవారం నగరంలో ఒక వివహ వేడుకల్లో పాల్గొన్న గణేష్ శనివారం తెల్లవారుజామున ద్విచక్ర వహనంపై పై జాతీయ రహదారి గుండా ఇంటికి బయలుదేరారు. తాటి చెట్లపాలెం నుండి మాదవధార వైపు వెళ్తండగా, వెనక నుండి రెండు ద్విచక్ర వాహనాల్లో ఆరుగురు గుర్తు తెలియని

యువకులు కంచరపాలెం వద్ద గణేష్ ను ఆపి, కత్తితో బెదిరించి అతని నుండి చేతి వాచీ, బ్లూటూత్ హియర్ ఫోన్స్, కొంత నగదును లాక్కొని పారిపోయారు. దీంతో బాధితుడు గణేష్ లబోదిబోమంటూ స్థానిక క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటువంటి సంఘటనలు కంచరపాలెం, తాటిచెట్లపాలెం ప్రాంతాల్లో ఇటీవల చోటు చేసుకున్నట్టు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు గట్టి నిఘా పెట్టి యువకుల ఆగడాలకు చెక్ పెట్టాలని వారంతా కోరుతున్నారు.

## గీతం ప్రో- వీసీ గా ఆచార్య గౌతమరావు



విశాఖపట్నం ( విజయభాను న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రో వైస్ ఛాన్సలర్ (కేంపస్ లైఫ్)గా ఆచార్య గౌతమ రావు బాధ్యతలు స్వీకరించారు. గీతం ఉపాధ్యక్షుడు ఆచార్య ఎమ్.గంగాధరరావు, వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ఆచార్య డి.గుణశేఖరన్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య వై.గౌతమరావును అభినందించారు. గీతం మేనేజ్ మెంట్ కోర్సుల డీన్ గా కూడా వ్యవహరిస్తున్న ఆచార్య గౌతమ రావు ప్రభుత్వరంగ సంస్థలలో ఆర్థిక అంశాలపై ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు.

పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలలో పనిచేశారు. 40 సంవత్సరాలకు పైగా బోధనానుభవం గల ఆచార్య వై.గౌతమ రావు గీతంలో నూతనంగా ఏర్పాటైన కేంపస్ లైఫ్ విధాగానికి మ్నొదటి ప్రొ వైస్ ఛాన్సలర్ గా శనివారం బాధ్యతలు చేపట్టారు.

## జివిఎంసి దఫ్ఫేదర్ నరేష్ ను పరామర్శించిన నగర మేయర్



విశాఖపట్నం ( విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో దఫ్ఫేదర్ గా విధులు నిర్వహిస్తున్న నరేష్ బ్రెయిన్ ట్యూమర్ తో మెడికేర్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఉన్నందున నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. తన వద్దే దఫ్ఫేదర్ గా విధులు నిర్వహిస్తున్న నరేష్ కు బ్రెయిన్ ట్యూమర్ రావడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యం అందిస్తున్న డాక్టర్ ను కోరారు. నరేష్ తొందరగా కోలుకొని విధుల్లోకి రావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి ధైర్యం చెప్పారు. నరేష్ కు అవసరమైన ఆర్థిక సహాయం చేస్తానని మేయర్ తెలిపారు.

## ఎస్మా ఉత్తర్వులు జారీ చేసిన గనుల శాఖ.. వెంటనే ఉపసంహారణ

అమరావతి: ఓ వైపు ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రుల కమిటీ చర్చలు కొనసాగుతుండగా మరోవైపు గనులశాఖ ఎస్మా ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగులు సమ్మెకు వెళ్తే ఎస్మా చట్టం ప్రయోగిస్తామని గనులశాఖ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడంపై ఆశాఖ ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. చర్చల సమయంలో ఎస్మా ఉత్తర్వులు సరికాదని ఉద్యోగ సంఘాల నేతలు పేర్కొన్నారు. గనులశాఖలో అత్యవసర సేవలు ఏమి ఉంటాయని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. చర్చల సమయంలో ఇలాంటి ఉత్తర్వులు సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాసేపటికే ఎస్మా ఉత్తర్వులను గనులశాఖ ఉపసంహరించింది. అవసరమైతే ప్రభుత్వమే ఎస్మా ఉత్తర్వులను జారీ చేస్తుందని గనులశాఖ పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రుల కమిటీ ఇవాళ మధ్యాహ్నం మరో మారు సమావేశమైంది. హెచ్‌ఆర్‌ఏ స్లాబ్‌లు, ఐఆర్ రికవరీ, ఇతర అంశాలపై చర్చించనున్నారు. సమావేశం పూర్తయ్యాక మంత్రుల కమిటీ సీఎంను కలవనుంది. ఉద్యోగ సంఘాల నేతలను సీఎం వద్దకు తీసుకెళ్లనుంది. ఉద్యోగుల డిమాండ్లపై నిర్ణయాలను సీఎం సమక్షంలోనే ప్రకటించే అవకాశం ఉంది.

## వార్డులలో ఆక్రమణలను తొలగించండి

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



విశాఖపట్నం ( విజయభాను న్యూస్) : వార్డులలో ఆక్రమణలను తొలగించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్ 36, 38 వార్డులలో పూర్ణ మార్కెట్, రంగిరాజు వీధి, గోశాల ఆసుపత్రి, బుక్కా వారి వీధి, టౌన్ హాల్ వీధి, చెంగల రావు పేట, ఎవిఎన్ కాలేజ్ రోడ్డు తదితర ప్రాంతాలలో 36వ వార్డు కార్పొరేటర్ మేరీ జోన్స్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 36, 38 వార్డులలో వీధులలో చాలా ఆక్రమణలు ఉన్నాయని వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులు ఆదేశించారు. చెత్త ఎక్కువగా పడే ప్రాంతాలు ఎన్ని ఉన్నాయో గుర్తించాలని ఎఎంఒహెచ్ ని ఆదేశించారు. రోడ్డులపై తోపుడు బళ్ళు మరియు వినియోగంలో లేని వాహనాలను తొలగించాలని గతంలో చెప్పినప్పటికీ, తొలగించక పోవడంవల్ల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. రెండు వార్డులలో ట్రాన్స్ఫార్మర్ వద్ద వ్యర్థాలు అధికంగా ఉన్నాయని గత మూడు నెలల నుండి వాటిని తొలగించాలని ఆదేశించినప్పటికీ తొలగించక పోవడంపై శానిటరీ ఇన్స్పెక్టర్, అక్కడ విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికరాలుకు చార్జి మెమో ఇవ్వాలని ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రతిరోజు స్వచ్ఛ సర్వేక్షన్, శానిటేషన్ పై వర్కర్లకు అవగాహన చేయు వీడియో తీసి ఉంచుకోవాలని తెలియజేశారు. పారిశుధ్య సిబ్బంది, కార్యదర్శులు స్వచ్ఛ సర్వేక్షన్ పై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఎవిఎన్ కాలేజ్ డౌన్ లో కాలువలు సరిగా శుభ్రం చేయలేదని, దుకాణాల ముందు స్టిక్కర్లు తో కూడిన చెత్త డబ్బాలు లేనందున అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ హాల్ వీధిలో భవన నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. దుకాణదారులు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడరాదని, తడి - పొడి చెత్త పై అవగాహన కలిగి ఉండేలా చూడాలన్నారు. సచివాలయ కార్యదర్శులు స్వచ్ఛ సర్వేక్షణ-2022 గురుంచి ప్రజల అందరకూ వివరిస్తూ పని చేయాలని ఆదేశించారు. 36వ వార్డులోని రంగిరాజు వీధిలో కేజీహెచ్ ప్రహరీ గోడ శిథిల స్థితిలో ఉన్నందున కేజీహెచ్ సూపరిండెంట్ తో మాట్లాడి ఆ గోడను తొలగించి నూతనంగా నిర్మించేలా చర్యలు చేపట్టాలని, వార్డులో మొదటి, రెండు అంతస్తుల్లో నివసిస్తున్న వారికి కూడా ఇంటి పన్నులు వేసి వారికి మంచినీటి కుళాయిలు మంజూరు చేయాలని, వార్డులో కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాలు లేనందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కనుక కళ్యాణ మండపం, కమ్యూనిటీ హాలు కట్టించాలని కోరియున్నారు. 38వ వార్డు లో గోశాల ఆస్పత్రి లో రెండు బ్లాకులు నిర్మించాల్సి ఉందని ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి వాటిని నిర్మించాలని, టౌన్ హాల్ లోపల వాటర్ ట్యాంక్ ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో పార్కు ను నిర్మించి అభివృద్ధి పరచాలని, టౌన్ హాల్ వీధిలో పాత భవనం శిథిలావస్థలో ఉందని దాన్ని తొలగించాలని, కల్వర్టులు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని నూతనంగా నిర్మించాలని బొక్క వీధిలో సీసీ రోడ్డు, కమ్యూనిటీ హాలు నిర్మించాలని, కాదాంబరి వారి వీధిలో ఆక్రమణలు తొలగించాలని, బురుజుపేట డిస్పెన్సరీ పైన సచివాలయం కొరకు అదనపు భవనం నిర్మించాలని కమిషనర్ కు తెలపగా, కమిషనర్ స్పందిస్తూ చెప్పిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రపంచస్థాయి పరిశోధనలకు వేదికగా భారత్



అని మోదీ పేర్కొన్నారు.

**ఇక్రిశాట్ 50 వసంతాల లోగో, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని మోదీ**

పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం మధ్యాహ్నం సందర్శించారు. ఇక్రిశాట్ స్వర్ణోత్సవాలకు హాజరైన ప్రధాని మోదీని ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ జాక్వెలిన్ హ్యూస్ సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ప్రధాని మోదీ ఇక్రిశాట్ 50 వసంతాల లోగోతో పాటు పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు ఇక్రిశాట్‌లో సాగు సంబంధిత ఎగ్జిబిషన్‌ను మోదీ తిలకించారు. మెట్ట పంటల పరిశోధనలను మోదీకి శాస్త్రవేత్తలు వివరించారు. మోదీ ఆసక్తిగా విన్నారు. స్వర్ణోత్సవాల్లో గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, కేంద్ర మంత్రులు నరేంద్ర సింగ్ తోమర్, కిషన్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రామానుజాచార్యుల బోధనలు ప్రపంచానికి దారి చూపిస్తాయి

అసమానతల నివారణకు కృషి చేసిన ఆధునిక నాయకుడు అంబేద్కర్. మన దేశంలో ద్వైతం, అద్వైతం కలిసి ఉన్నాయి. రామానుజాచార్యుల బోధనలో వైరుధ్యం ఎప్పుడూ రాలేదు. హైదరాబాద్ ఏర్పాటులో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారు. సర్దార్ పటేల్ చాణక్యం వల్లే హైదరాబాద్‌కు విముక్తి కలిగింది'' అని ప్రధాని మోదీ చెప్పారు.

## ఫిట్‌మెంట్ 23 శాతమే..

సుముఖత వ్యక్తం చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేసే ఉద్యోగులకు ప్రొబేషన్ అనంతరం కొత్త పీఆర్సీ ప్రకారమే వేతనాలు ఇస్తామని తెలిపింది. ఇంకా చర్చించాల్సిన అంశాలను అనామలీస్ కమిటీకి పంపుతామని ఉద్యోగ సంఘాల నేతలకు మంత్రుల కమిటీ తెలిపింది. చర్చల్లో మంత్రుల కమిటీ సభ్యులు బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పేర్ని నానితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం) పి.చంద్రశేఖర్‌రెడ్డి, సీఎస్ సమీర్ శర్మ, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్‌ఆర్) శశిభూషణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాల తరపున పీఆర్సీ సాధన కమిటీ సభ్యులు బండి శ్రీనివాసరావు, కె.ఆర్.సూర్యనారాయణ, వెంకట్రామిరెడ్డి, బొప్పరాజు వెంకటేశ్వర్లుతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన లబ్దిదారులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ

పంపిణీ చేయడానికి ఆమోదించారు. గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఒక హెక్టారు లోపు విస్తీర్ణంలో 22 రోడ్లు నిర్మాణానికి ఆమోదించారు. కొయ్యూరు, చింతపల్లి, జి.కె. వీధి, జి.మాడుగుల ముంచింగిపుట్టు మండలాల్లోని గ్రామ సచివాలయాలకు ఆప్టికల్ ఫైబర్ కేబుల్ వేయడానికి ఆమోదం తెలిపారు. ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలలో మరుగుదొడ్లు నిర్మించి వినియోగించు-చెల్లించు విధానంలో పర్యాటకులకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ, సబ్ కలెక్టర్ వి. అభిషేక్, పాడేరు, నర్సీపట్నం, విశాఖపట్నం, విజయనగరం డి ఎఫ్ ఓలు, ఏజెన్సీ 11 మండలాల తాహాశీల్దారులు పాల్గొన్నారు.

# ఫిషింగ్ బోట్‌లకు బయో డీజిల్ సబ్సిడీపై అందించండి

**- మత్స్య శాఖ కమిషనర్‌ని కోరిన వాసుపల్లి జానకిరామ్**



అమరావతి (విజయభాను న్యూస్): విజయవాడలో ఉన్న మత్స్య శాఖ కమిషనర్ కార్యాలయంలో లో మత్స్య శాఖ కమిషనర్ కన్నబాబుని కలిసి ఫిషింగ్ బోట్ లకు బయో డీజిల్ ను సబ్సిడీపై అందించాలని వాసుపల్లి జానకిరామ్ కోరారు.

ఆంధ్రప్రదేశ్ లో మత్స్యకారులను ఆదుకోవడం కోసం గతంలో దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫిషింగ్ బోట్లు ఉపయోగించే డీజిల్ పై సబ్సిడీని ఆరు రూపాయలు(6/-) ఇవ్వడం జరిగింది. తండ్రి ఆశయాలకు కొనసాగింపుగా ప్రస్తుత ముఖ్యమంత్రి వై స్ జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఫిషింగ్ బోట్లకి ఇచ్చే డీజిల్ సబ్సిడీని ఆరు రూపాయల(6/-) నుంచి తొమ్మిది రూపాయల(9/-)కు పెంచి సబ్సిడీని మొత్తం డీజిల్ కొట్టించుకునే సమయంలోనే సబ్సిడీ అదేవిధంగా గా పథకాన్ని రూపొందించి మత్స్య పరిశ్రమ ఆదుకున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం డీజిల్ రేట్లను విపరీతంగా పెంచడం వలన Rs.93.50 వరకు ఉండేది. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీ,2022 నుంచి పరిశ్రమలపై డీజిల్ రేటు అయిదు రూపాయల యాభై పైసలు (Rs.5.50) అదనంగా పెంచింది. ప్రస్తుతం చేపల వేట కోసం ఫిషింగ్ బోట్లలో వేసుకునే డీజిల్ రేటు 99 రూపాయలు గా ఉంది. ఈ అదనపు భారాన్ని వ్యవసాయ ఆధారిత పరిశ్రమ ఫిషింగ్ హార్బర్ లకు అందించే డీజిల్ పై కూడా మోపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఫిషింగ్ హార్బర్లలో గానీ త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా తమరు చేపట్టబోయే ఫిషింగ్ హార్బర్ లో గానీ ఉన్నటువంటి బోటు యజమానులు అందరూ కూడా నిరుపేద సాంప్రదాయ మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన వారు. మత్స్యకార బోటు యజమానులు అందరూ దాదాపుగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నటువంటి వారు. కాబట్టి ఫిషింగ్ హార్బర్ లకు పరిశ్రమల క్యాటగిరి నుంచి మినహాయింపు ఇవ్వాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమగా గుర్తించాలని కోరారు.

అదేవిధంగా ప్రస్తుతం డీజిల్ రేట్లు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ ఇంధనము అందించాలని గతంలో కోరడం జరిగింది. దానిలో భాగంగా లో స్పీడ్ డీజిల్ (LSD)ను తక్కువ రేట్ కాబట్టి అందించాలని మత్స్య శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నం, లో స్పీడ్ డీజిల్ (LSD) బోట్ ఇంజన్లకు అనుకూలంగా లేదని టెక్నికల్ రిపోర్ట్ వచ్చిన కారణంగా, మరొక ప్రత్యామ్నాయంగా బయో డీజిల్ సబ్సిడీపై తక్కువ రేట్ కి అందించాలని, తద్వారా సామాన్య సాంప్రదాయ మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు.

ఈ విధంగా చేసినట్లయితే మళ్లీ మత్స్య పరిశ్రమ పుంజుకునే అవకాశం ఉంది కాబట్టి త్వరితగతిన బయో డీజిల్ ఫిషింగ్ బోట్ లకు అందించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి అదేవిధంగా రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అప్పల రాజు కి వినతి పత్రం పంపినట్లు వాసుపల్లి జానకిరామ్ మీడియాకు తెలియజేశారు.

# గ్రామాల అభివృద్ధి కోసం రూ.4.20కోట్లతో తీర్మాణాలు

## గొలుగొండ ఎంపీపీ మణికుమారి



మాట్లాతున్న ఎంపీపీ

గొలుగొండ (విజయభాను న్యూస్) : గ్రామాల అభివృద్ధి పనుల కోసం రూ.4.20 కోట్లతో తీర్మాణాలు చేసినట్లు గొలుగొండ ఎంపిపి గజ్జలపు మణికుమారి అన్నారు. శనివారం గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి గజ్జలపు మణికుమారి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసర్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండ లంలో పలు అభివృద్ధి పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. విద్య, వైద్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా 32 పనులకు గాను రూ.4.20కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ నిధులతో డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణాలు వంటివి చేపడతామన్నారు. అనంతరం...

నర్సీపట్నం జిల్లా కేంద్రం చేయాలని సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో.... వైస్ ఎంపిపిలు జక్కు నాగమణి, ఆదినారాయణ, ఎంపిడిఒ డేవిడ్‌రాజు, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# మెరుగైన మౌళిక వసతుల కల్పన

## - అదనపు అంతస్థు నిర్మాణానికి శంకుస్థాపన


భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి



ఆంధ్రాయూనివర్శిటీ (విజయభాను న్యూస్) : విశ్వవిద్యాలయంలో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం ఎదురుగా నిర్మిస్తున్న భవనంలో రెండు అదనపు అంతస్థుల నిర్మాణానికి పూజా కార్య క్రమంతో పనులను ప్రారంభిం చారు. మెత్తం 2.8 కోట్ల రూపాయల వ్యయంతో రెండు అంతస్థులను నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఏయూ ఇంజనీర్ శంకర రావు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ విశాఖ నగర అధ్యక్షుడు,శాసనమండలి సభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్

# రాజకీయ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా వెలుగొందాలి

### జివియంసి 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : వైస్సార్సీపీ విశాఖ నగర అధ్యక్షుడు,శాసనమండలి సభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ రాజకీయ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా వెలుగొందాలని జీవీఎంసీ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు ఆకాంక్షించారు. శనివారం వంశీకృష్ణ జన్మదినం సందర్భంగా వార్డు నుంచి వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులతో కలిసి ఊరేగింపుగా వంశీకృష్ణ గృహానికి వెళ్లి గజమాలతో,శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.బిసి సంఘ నాయకుడు కొణతాల శ్రీనివాస్ తదితరులు వంశీకృష్ణ శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ నిస్వార్థపరుడు, కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన నాయకుడు వంశీకృష్ణ శ్రీనివాస్ అని కొనియాడారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి,నిండునూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని విల్లూరి ఆకాంక్షించారు.

# ఎస్ఎస్‌సీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




భీమునిపట్నం (విజయభాను న్యూస్) :మెట్రో వాయిస్ ప్రతినిధి భీమిలి మండలం చిప్పాడ పంచాయతీలో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు దివీస్ యాజమాన్యం శనివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు. మండలంలోని 22 ఉన్నత పాఠశాలకు 2072 మంది చిన్నారులకు సుమారు ఐదు లక్షల ఏభై వేల రూపాయల విలువ చేసే మెటీరియల్ పంపిణీ చేయనున్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థుల కమిటీ చైర్మన్ సత్యకామేశ్వరి, దివీస్ ప్రతినిధులు శ్రీనాగరాజు, నరసింహారావు, బాలకృష్ణ, వైసీపీ నాయకులు వెంపాడ సూరిబాబు, సరగడ రాజారావు, హెచ్‌ఎం రేఖా అప్పారావు తదీతరులు పాల్గొన్నారు.

# విద్యకు మించిన ఆభరణం ప్రపంచంలో లేదు

## - సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం



అక్కయ్యపాలెం (విజయ భాను న్యూస్) : విద్యకు మించిన ఆభరణం ప్రపంచంలో ఏదీ లేదని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం అన్నారు. శనివారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్క రించుకుని అల్లిపురం నేరెళ్ళ కోనేరు అంగన్వాడీ కేంద్రంలో జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమానికి అతిథిగా సీతారాం పాల్గొన్నారు. ముందుగా పిల్ల లతో పలకా బలపం చేతబూని అక్షర మాల వ్రాయించారు, అనంతరం జరిగిన కార్యా క్రమంలో పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి సీతారాం మాట్లాడారు,పిల్లలను సరైన మార్గంలో నడిపించడంలో అమ్మా,నాన్నల పాత్ర కీలకమని తరువాత గురువు సమాజంపై అధిక శాతం ఉంటుందని అన్నారు.సమాజానికి చక్కని చిరు దివ్వెలు లాంటి వెలుతురు అందించే దిక్చూచిల్ల ఎదిగి బావి భారతావనికి చక్కని పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా అడుగులు పడాలన్నారు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంది పుచ్చుకొని ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను బడి బయట కాకుండా బడి లోపటే ఉంటూ చక్కని పరివర్తన కలిగిన పౌరుల్లా ఎదగాలని పిలుపు నిచ్చారు.బాలల హక్కుల పరిరక్షణకు తమ సీఆర్పీఎఫ్ ఎంత ప్రాధాన్యత ఇస్తొందో అదే ప్రాధాన్యత ప్రభుత్వ పథకాలు అమలుకు పోరాటాలతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆర్.త్రిలక్ష్మి మంగరాజు, బి.తులసి, హెల్పర్లు పద్మావతి,పార్వతి,బాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెరటి కోళ్ల పెంపకం

## మహిళల ఆర్థిక అభివృద్ధి కోసమే : ఎమ్మెల్యే అధీప్‌రాజు



సబ్బవరం (విజయభాను న్యూస్) : పెరటి కోళ్ల పెంపకం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసమే అని ఎమ్మెల్యే అదీప్ రాజ్ పేర్కొన్నారు మండల కేంద్రంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం కార్యక్రమం జరిగింది ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసమే అని అన్నారు మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడి ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు మహిళలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని సీఎం ప్రతి విషయంలోనూ అండగా నిలుస్తూ మహిళల సాధికారత ధ్యేయంగా నిలుస్తున్నారని అన్నారు అనంతరం పర్యాటకులను 200 యూనిట్ల పంపిణీ చేశారు ఒక్కో యూనిట్ సభ్యులకి ఎనిమిది పెట్టను మూడు పుంజులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు బీసీ సెల్ అధ్యక్షుడు కోటాన రాము బోకం రామ నాయుడు వైస్ ఎంపీపీ ఝాన్సీ రాణి వడ్డాది అప్పలరాజు పల్లా కృష్ణ బైలిపూడి దేవుడు రమేష్ నాయుడు సబ్బవరపు సత్యనారాయణ బుజ్జి సబ్బవరపు నాగభూషణం గొర్లి శ్రీను బీ రామారావు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## వసంత పంచమిని పురస్కరించుకొని విద్యార్థులకు స్టేషనరీ సామగ్రి పంపిణీ



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెల్లంకి కాలనీలో వసంత పంచమిని పురస్క రించుకొని విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించిన బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మెర్చ ప్రధాన కార్యదర్శి పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, ఈసంద్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో గురువుల యందు భక్తితో విద్య నేర్చుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్టేషనరీ సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, వైస్ సర్పంచ్ కాంచారపు శ్రీనివాసరావు,వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాకర సురేష్ ప్రధానోపాధ్యాయులు యువి.వి. ప్రసాద్, ఉపాధ్యాయులు రామాం ాావు, దేవానంద్, నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి





పాడేరు (విజయభాను న్యూస్) : మండలంలోని మినుములూరు గ్రామం లో రామాలయ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. వసంత పంచమి నాడు మిను ములూరు గ్రామములో ఆధ్యాత్మిక జీవనాన్ని కొనసాగిం చేందుకు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాన్ని కాపాడు కునే విధంగా రామాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.స్థల దంపతులు బసవన్న దొర, ఈశ్వరమ్మ లకు ఆ రాములవారు ఆశీర్వాదం ఉండాలని ఆమె వారికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులంతా ఆరోగ్యంతో రాముల వారి ఆశీస్సులతో ఆధ్యాత్మిక మార్గంలో నడిచి రాముల వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆలయానికి ఆంజనేయ విగ్రహాన్ని తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ చిట్టమ్మ వైసిపి నాయకులు కన్నా పాత్రుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భావితరానికి బంగరుబాటలు

రేపటి ఉద్యోగాలకు అత్యవసరమైన నైపుణ్యాలను గుర్తించడం, నేటి విద్యార్థుల్లో వాటికి ప్రోదిచేసేలా కార్యాచరణ రూపొందించడం, ఆ మేరకు పిల్లల సామర్థ్యానికి పదును పెట్టడం- నవతరం భవితకు బంగరుబాటలు వేసే విశిష్ట విధానాలివి. సింగపూర్, జర్మనీ ప్రభృత దేశాలు ఆ మేరకు ప్రత్యేక కార్యక్రమాలతో తమ విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా సానపడు తున్నాయి. తద్భిన్నంగా కాలంచెల్లిన పాఠ్యప్రణాళికలతో దేశీయంగా చదువులు చట్టుబండలవుతున్నాయి. భారతీయ పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్యంతో 'వీబాక్స్' సంస్థ వెలువరించిన 'ఇండియా నైపుణ్యాల నివేదిక-2021' ప్రకారం- దేశవ్యాప్తంగా నూతన ఎంసీఏ పట్టభద్రుల్లో ఉద్యోగాలు సాధించగలిగిన సమర్థులు కేవలం 22శాతం. పాలిటెక్నిక్ పరిస్థితీ అధ్వానమే! దాన్ని పూర్తిచేస్తున్న వారిలో మూడొంతుల మంది తగిన నైపుణ్యాలను ఒడిసిపట్టలేకపోతున్నారు. ఎంబీఏ, ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సగంమందికి పైగా సామర్థ్యాల లేమితో ఉద్యోగాల సాధనలో వెలాతెలాపోతున్నారు. 'భారతరత్న' సీఎన్ఆర్ రావు గతంలో ఉద్ఘాటించినట్లు- పాఠ్యాంశాల నవీకరణలో చురుగ్గా వ్యవహరించని విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలదే ఈ పాపం! పాఠ్యపుస్తకాల నుంచి పరీక్షల నిర్వహణ వరకు మేటవేసిన పలు సమస్యలతో బడి చదువులూ అదే తీరుగా వట్టిపోతున్నాయన్నది యథార్థం. కొవిడ్ మహమ్మారి విజృంభించి విద్యాప్రమాణాలు మరీ దిగనాసిపోయిన దుస్థితిలో... 2022-23 విద్యాసంవత్సరానికి బోధనా ప్రణాళికల హేతుబద్ధీకరణకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) సమాయత్తమవుతోంది. సంక్షోభ సమయంలో పిల్లలపై భారం తగ్గించేందుకు పాఠ్యపుస్తకాల్లో మార్పులుచేర్పులు చేయాలని ఆ సంస్థ తాజాగా నిశ్చయించింది. తరగతి గదిలో మూసవిధానాల దుష్ఫలితంగా భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు జ్ఞానార్జనలో విఫలమవుతున్నారని యునిసెఫ్ లోగడే హెచ్చరించింది. దేశాభివృద్ధికి విఘాతకరమైన ఆ దురవస్థ తొలగిపోవాలంటే- అన్ని స్థాయుల పాఠ్యప్రణాళికలూ ఎప్పటికప్పుడు నవ్యతను సంతరించుకోవాలి. మార్కులు, ర్యాంకులే లక్ష్యంగా సాగే బట్టీ చదువుల్ని వదిలిపెట్టి భావితరానికి జీవన నైపుణ్యాలను అందించే మేలిమి విద్యావ్యవస్థను కొలువుతీర్చాలి! చిన్ననాటి నుంచే వృత్తివిద్యలను బోధిస్తే, ఏ దశలో చదువుకు దూరమైనా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడగలరన్నది మహాత్ముడి మేలిమి సూచన. దశాబ్దాలుగా దాన్ని నిర్లక్ష్యం చేసిన పాలకుల పుణ్యమా అని దేశీయ యువశక్తి నీరుగారిపోతూ, నిరుద్యోగ భూత కబంధ హస్తాల్లో విలవిల్లాడుతోంది. సమగ్ర శిక్షా పథకం కింద దేశవ్యాప్తంగా 14 వేలకు పైగా పాఠశాలల్లో దాదాపు 16 లక్షల విద్యార్థులకు వృత్తివిద్యా బోధన కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్సభలో ప్రకటించింది. దేశీయంగా మొత్తం బడిపిల్లల సంఖ్య(పాతిక కోట్ల మందికి పైగానే)తో పోలిస్తే అది చాలా స్వల్పం. పాఠశాలల్లో వృత్తివిద్యలను సమధికంగా ప్రోత్సహిస్తూనే- డిగ్రీ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన 'జీవన్కౌశల్' ప్రణాళికను పూర్తిస్థాయిలో పట్టాలకు ఎక్కించాలి. 21వ శతాబ్ది నైపుణ్యాలైన సృజనాత్మకత, విమర్శ నాత్మక బుద్ధి కుశలత, సాంకేతిక ప్రజ్ఞ, సంభాషణ, సమస్యా పరిష్కార సామర్థ్యాలను విద్యార్థుల్లో ఇనుమడింపజేసేలా పాలకుల కార్యాచరణ పదునుతేలాలి. 2030 నాటికి 30 కోట్ల మంది భారతీయ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రైస్వాటర్కూపర్స్, యునిసెఫ్ ఇటీవల ముందుకొచ్చాయి. కనీస మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరతతో కునారిల్లుతున్న పాఠశాలల స్థితిగతులు సత్వరం మెరుగు పడితేనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పునాదులు పటిష్ఠ మవుతాయి. అంతర్జాతీయ శక్తిగా భారతదేశం వెలుగు లీనాలంటే- చదువుల్లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి, భావి తరాన్ని నిపుణ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు ముందడుగు వేయాల్సిందే!



హైదరాబాద్ లో వసంతపంచమి రోజున శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి వారు తలపెట్టిన శ్రీ రామానుజ సహస్రాబ్ది యాగం పూర్ణాహుతి కి హాజరైన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు

# సీఎం వైఎస్ జగన్ కు కాపు జాతి కృతజ్ఞతలు

- కొండా రాజీవ్ గాంధీ కాపు ఉద్యమ అక్రమ కేసులు తొలగించడం పట్ల హర్షం
- సీఎం వైయస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తపరిచిన కాపు నేతలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కాపు ఉద్యమం సమయంలో కాపు జాతి బిడ్డల పైన పెట్టిన అక్రమ కేసులు తొలగిస్తూ జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ఆనందంగా ఉందని నిజానికి భగవంతుడు జగన్ మోహన్ రెడ్డి రూపంలో అక్రమ కేసులు నుండి మోక్షం కలిగించారు అని హర్షం వ్యక్తం చేశారు కొండా రాజీవ్ గాంధీ. ఎనికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చనమని అడిగితే అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు నాయుడు చిత్ర హింసలకు గురి చేసి రాక్షస ఆనందం పొందుతూ కాపు జాతిని అణచివేయాలని చూసాడు అని అన్నారు, కానీ జగన్ మోహన్ రెడ్డి కాపు జాతికి అండగా నిలబడ్డారు కొనియాడారు. 161 కేసులు తొలగిస్తూ జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మాకు మళ్ళీ ప్రాణం లేచి వచ్చినట్టు అయింది అందుకే జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేయాలనే యీ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశాను. కాపు జాతి బిడ్డలకు నిజంగా అండగా ఉంటుంది జగన్ మోహన్ రెడ్డి అని కాపు నేస్తం ద్వారా కానీ ఇంకా వివిధ పథకాల ద్వారా కానీ ఇప్పటివరకు 12వేల కోట్లు లబ్ధి చేకూర్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కి చెల్లుతుంది అని కొండా రాజీవ్ గాంధీ చెప్పుకొచ్చారు. గత %స్త్రజఎ%ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి కూడా కాపు ఉద్యమ కేసులు తొలగిస్తామని హామీ ఇచ్చారని కొండా రాజీవ్ గాంధీ గుర్తు చేశారు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్ మోహన్ రెడ్డి కి , విజయ్ సాయి రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. సంతోషంతో జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి ఆనందాన్ని కాపు సోదరులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాపు నేతలు సిటిమోటర్ వెంకటేశ్వరరావు, కోట రమేష్ , వాసర్ల సుబ్రమణ్యం, జీలకర్ర నాగేంద్ర, తురుమల్ల వినోద్, నడుపూరి రాజు , కోరుకొండ సూర్యప్రసద్, సంతోష్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ విషమంగా సింగర్ లతామంగేష్కర్ ఆరోగ్య పరిస్థితి..

నైటింగేల్ ఆఫ్ ఇండియా, లెజండరీ సింగర్ లతా మంగేష్కర్ ఆరోగ్య పరిస్థితి మళ్లీ క్షీణించినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆమెను వెంటిలేటంపై ఉంచి చికిత్స అందిస్తున్నట్లు ముంబైలోని బ్రీచ్ క్యాడీ ఆసుపత్రి వైద్యుడు ప్రతీత్ సంధాని చెప్పినట్లు ఏఎన్ఐ పేర్కొంది. ఏఎన్ఐ ప్రకారం 'వెటరన్ సింగర్ లతా మంగేష్కర్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. వెంటిలేటర్పై ఉంచి చికిత్స అందిస్తున్నాం. వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు' అని డాక్టర్ ప్రతీత్ సంధాని పేర్కొన్నారు. 92 ఏళ్ల లతా మంగేష్కర్కు కొవిడ్ పాజిటివ్ అని నిర్ధరణ కాగా జనవరి 11న బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేరారు. కొవిడ్ ద్వారా న్యూమోనియా కూడా అటాక్ అయింది.

అయితే ఇటీవల లతా మంగేష్కర్ కోవిడ్ను జయించినట్లు మహారాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి రాజేశ్ మంత్రి తెలిపారు. న్యూమోనియా నుంచి కూడా కోలుకున్నట్లు వివరించారు.

# కవి సమయం

## తెలుగు వెలుగుల జిలుగుల పండగ

పండగ... పండగ...
తెలుగిళ్ళ లోగిళ్ళు, తళతళ మెరిసే పండగ
పెద్దలు నచ్చే పండగ, పిన్నలు మెచ్చే పండగ.
పెద్దల్ని కొలిచే పండగ, సుద్దుల్ని పంచే పండగ
భూమాత ఈస్ట్మన్ కలర్లో...
తళుకులీనే పండగ.
గోమాత పొదుపు ముంతడు పాలతో...
పొంగిపొర్లే పండగ.
ఇబ్బడి ముబ్బడిగా పంట కళ్ళాల...
రాశులు నిండే పండగ.
పిల్లా, పెద్దా, గొడ్డు, గోదా...
నవ్వగలిగే పండగ.
మళ్ళీ మళ్ళీ ఎగరగలిగే పండగ.
భగభగమంటు, భుగభుగ ఎగిసే...
భోగీ మంటల పండగ.
ఆకలి పేగుకి అమృతమిచ్చే...
'కక్క ముక్కల' కనుమ పండగ.
పశువుల పండగ, శిశువుల పండగ.
అల్లుళ్ళ అలకల పండగ.
మరదళ్ళు సొగసుల పండగ.
పైసలు లేని మావల గుండెల...
గుండె గుభేళ్ళు పండగ!!
గొబ్బెమ్మల పండగ, డుడు బసవన్నల పండగ.
హరిదాసు తత్త్వాలు తారాడే పండగ.
రంగవల్లులు ముంగిట్ల తారాడే పండగ.
రయ్మని ఎగిరే కోడిపుంజుల పండగ.
మీసాలు మెలేసే, పందెం రాయుళ్ళ...
'పొగరు' బోత్తనాల పండగ!
బుడబుక్కల బూచోళ్ళ, గజిబిజి వేషాల పండగ!!
అందాల పండగ, ఆనందాల పండగ!
సంతసాల పండగ, సంరంభాల పండగ!
పిల్లా, పెద్దా, రాజూ, పేదా...
అందరూ ఒకటయ్యే పండగ!!
భోగి, కనుమలు తోడుగ రాగ...
ముక్కనుమ కూడ వేదిక కాగా...
గాదెలు, బోదెలు, గేదెలు...
నిండుగ, మెండుగ, దండిగ నిండే
ఉత్సాహాల, ఉల్లాసాల, సల్లాపాల పండగ!!
దశ దిశల, నలుదెసల
కాంతిని నింపే, క్రాంతిని నిలిపే...
తెలుగుల పండగ, వెలుగుల పండగ
తెలుగు, వెలుగుల జిలుగుల పండగ
సమ్యకి క్రాంతి పండగ...
సంక్రాంతి పండగ.

...కవితా రచన
రమాప్రసాద్ ఆదిభట్ల

# పంచాంగం


మాసం : మాఘ; తిథి : పంచమి ఉ.7.06; రేవతి రా.8.29; ఉ.వ.8.04ల 9.43.

ఆదివారం 06-02-2022

a **మేషం** : రవాణా రంగాలలోని వారికి పనిభారం అధిగమవుతుంది. రావలసిన ధనం సకాలంలో అందుటవల్ల పొదుపు దిశగా మీ ఆలో చనలుంటాయి. నూతన పెట్టుబడులు పెట్టునపుడు పునరాలోచన అవసరం. b **వృషభం** : వాహనం కొనుగోలుకై చేయు ప్రయత్నాలు వాయిదాపడతాయి. స్త్రీల ఆరోగ్యములలో మెళకువ అవసరం. ముఖ్యుల మధ్య మనస్పర్థలు తలెత్తిన సమసిపోగలవు. ప్రముఖులతో నూతన పరిచయాలేర్పడతాయి. c **మిథునం** : నిరుద్యోగులకు నిరుత్సాహం నిర్లిప్తత వంటి చికాకులు తప్పవు. వస్త్ర, కళంకారి, బంగారు, వెండి, చిన్న తరహా పరిశ్రమల వారికి పురోభివృద్ధి. మీ సంతానం కోసం ధనం వ్యయం చేస్తారు. నూతన వ్యక్తుల పరిచయం మీకెంతో సంతృప్తినిస్తుంది. ఓర్పుతో వ్యవహరించడం వల్ల ఒక సమస్య పరిష్కారమవుతుంది. d **కర్కాటకం** : విద్యార్థినులు కొత్త విషయాల పట్ల ఏకాగ్రత ఉత్సాహం కనబరుస్తారు. స్త్రీలు తమ వాక్చాతుర్యంతో, తెలివితేటలతో అందరిని ఆకర్షించగలుగుతారు. రవాణా, e **సింహం** : దంపతుల మధ్య ఏకీభావం లోపిస్తుంది. స్త్రీలు చుట్టుపక్కల వారి నుంచి అవమానాలు ఎదుర్కొంటారు. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు. f **కన్య** :ఉపాధ్యాయులకు ఒత్తిడి, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికమవుతాయి. అలంకారాలు, వస్త్రాలు, విదేశీ వస్తువుల పట్ల ఆసక్తి పెరుగుతుంది. కోర్టు వ్యవహారాలు, వాయిదా పడటం మంచిది. సోదరీసోదరుల మధ్య సఖ్యత నెలకొంటుంది. విద్యార్థులు అతి ఉత్సాహం ప్రదర్శించడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. g **తుల** :ప్లీడర్లకు, ప్లీడరు గుమాస్తాలకు నిరుత్సాహం తప్పదు. h **వృశ్చికం** : రిప్రజెంటేటివ్లకు ప్రైవేట్ సంస్థలవారికి ఊహించని చికాకులు తలెత్తుతాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవ హారాలు, వాణిజ్య ఒప్పందాలు మీకు అనుకూలిస్తాయి. రాజకీయాలలోని వారికి కార్యకర్తల వలన ఇబ్బందులు ఎదురవుతాయి.

# సంకీర్తన

## కష్టాలు తీర్చు కాలాంజనేయుడు



ఆయా క్షేత్రాలలో .. వివిధ రూపాలలో పూజలు అందుకుంటూ ఉంటాడు. భక్తాంజనేయుడు .. దాసాంజనేయుడు .. యోగాంజనేయుడు .. ప్రసన్నాంజనేయుడుగా ఆయన భక్తులచే పూజాభి,షేకాలు అందు కుంటూ ఉంటాడు. అలాంటి హనుమంతుడు 'కాలాంజనే యుడు'గా పూజలు అందుకునే ఆలయం హైదరాబాద్ - అత్తాపూర్ లోదర్శనమిస్తుంది. ప్రాచీనకాలం నాటి 'అనంత పద్మనాభస్వామి' ఆలయ ప్రాంగణంలో కాలాంజనేయస్వామి కొలువుదీరి కనిపిస్తుంటాడు. అక్కన్న - మాదన్నలు ఈ ఆలయాన్ని నిర్మించినట్టుగా చెబుతారు. ఇక్కడ హనుమంతుడు నల్లని రూపంలో దర్శనమిస్తూ ఉంటాడు గనుక, కాలాంజనేయస్వామిగా పిలుస్తుంటారు. స్వామివారికి సిందూరం కాకుండా సంపెంగ తైలం పూయడం ఇక్కడి ప్రత్యేకత. స్వామివారు ఇరువైపులా శంఖు చక్రాలు కలిగి ఉండటం విశేషం. ఇక్కడి స్వామి వారిని పూజించడం వలన .. అంకితభావంతో ఆయనని సేవించడం వలన కష్టాలు తొలగిపోతాయని భక్తులు చెబు తుంటారు. దోషాలు .. పాపాలు తొలగిపోయి ఆయురారోగ్యాలు చేకూరతాయని విశ్వసిస్తుంటారు.

## శని ప్రభావాన్ని తొలగించే శివుడు

సాధారణంగా కొన్ని శైవ క్షేత్రాలలో రాహు .. కేతు సంబంధమైన పూజలు, శని ప్రభావాన్ని తొలగించే పూజలు జరుగుతుంటాయి. అలాంటి ప్రాచీనమైన క్షేత్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ జిల్లాలోని 'సిరిచెల్మ' దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థలపురాణం చెబుతోంది. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా తిరుగాడటం జరిగిందని చెబుతుంటారు.ఈ గ్రామస్తులంతా స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించేవారట. అలాంటి గ్రామం ఒకసారి తీవ్రమైన కరువు బారినపడటం జరిగింది. ఎక్కడా నీళ్లు లేకపోవడంతో, గ్రామస్తులకు ఏం చేయాలో పాలుపోక ఆందోళన చెందసాగారు. అలాంటి పరిస్థితుల్లో స్వామివారు ఒక బాలుడి రూపంలో వచ్చి వాళ్లకి ధైర్యం చెప్పాడు. ఆ తరువాత తెల్లవారేసరికి స్వామి ఆ గ్రామంలో పెద్ద చెరువును తవ్వాడు. అప్పటి నుంచి ఆ చెరువు వాళ్ల జీవనాధారంలో ప్రధాన భాగమైంది.స్వామివారు ప్రత్యక్షంగా వచ్చి తమ కష్టాలను తీర్చాడు కనుక, అందుకు కృతజ్ఞతగా ఆ గ్రామ స్తులు ఆయనని అను నిత్యం సేవిస్తూ వస్తు న్నారు.

తమ గ్రామాన్ని సదారక్షి స్తున్నవాడు ఆ సదా శివుడేనని విశ్వసిస్తుం టారు. ఆయా పుణ్య తిథుల్లో ఆయనని మరింతగా సేవించి తరిస్తుంటారు. స్వామిని ఆరాధించడం వలన సమస్త పాపాలు .. దోషాలు నశిస్తాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు.



# నేడు జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల ఐక్య సమావేశం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : ఈ నెల 6న ఉపాధి హామీ పథకం విశాఖ జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల ఐక్య సమావేశం నిర్వహించనున్నట్టు జిల్లా యూనియన్ నాయకులు బి.ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు అనకాపల్లిలోని వైవిఎంఎ మెమోరియల్ హాలులో సమావేశం జరుగుతుందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లను రెగ్యులర్ చేయాలని, మండల స్థాయి బదిలీ సౌకర్యాన్ని కల్పించాలనే డిమాండ్ల గురించి ఈ సమావేశంలో చర్చించనున్నామన్నారు.

# 2వ వార్డు ఆదర్స్ నగర్ రోడ్డు పనులు ప్రారంభించిన వార్డ్ ఇన్‌ఛార్జ్

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీ వి ఎం సి భీమిలి జోన్ రెండవ వార్డ్ ఆదర్స్ నగర్ టీచర్స్ కాలనీ రోడ్డు సమస్య పరిష్కారాం చూపి 39 లక్షల రూపాయలు మంజూరు చేశారు. కొద్దీ రోజులు నుండి కాలువ పనులు అవ్వడంతో శనివారం నుండి రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో 2వ వార్డు ఇంఛార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి . సీనియర్ నాయకులు చిప్పాడ వెంకటేష్ , శిల్లా వంశీ రెడ్డి ,చిల్ల సూరి నారాయణ , చిల్ల ప్రమీల, చెట్ల అప్పలసూరమ్మ, మద్ది లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# బోర్‌వెల్ ను ప్రారంభించిన అక్కరమాని రామునాయుడు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 1వ వార్డ్ కార్పొరేటర్ .చొరవతో చిట్టివలస శారదాపబ్లిక్ స్కూల్ రోడ్డు లో జీవీఎంసీ 1వ వార్డ్ వైసీపీ నాయికులు అక్కరమాని. రాము నాయుడు విచ్చేసి బోర్ వెల్ ను ప్రారంభించారు.. ఈ కార్య క్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు జీరు శ్రీనివాస్ రెడ్డి, జీరు. సుజాత మరియు కార్యకర్తలు.. మహిళలు పాల్గొన్నారు.

# కాలువ రహదారిని పూడ్చివేయడంపై వివాదం



గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం ఏఎల్‌పుర గ్రామంలో పూర్వం నుండి ఉన్న కాలువను రహదారిని పూడ్చి వేసి అనర్హులకు ఇళ్ల స్థలాలు ఇస్తుండటంతో వివాదం తలెత్తింది. ఐదుగురు వ్యక్తులకు మాత్రం గ్రామం మధ్యలో గ్రామ కంఠానికి సంబంధించిన విలువైన స్థలాన్ని కేటాయించి పట్టాలిచ్చారు. దీనిపై శనివారం టిడిపి మాజీ జెడ్పిటిసి సిహెచ్.తారక వేణుగోపాల్ అధికారులను ప్రశ్నించారు. మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలు కోరినా భావితరాల భవిష్యత్ దృష్ట్యా స్థలాన్ని అలాగే ఉంచామన్నారు. ఇప్పటి అధికారులు ప్రజా ప్రయోజనాలకు భంగం వాటిల్లే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. దీనిపై నర్సీపట్నం ఆర్డీవో, మండల తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తామని, స్పందించకుంటే జిల్లా కలెక్టర్ ఆశ్రయిస్తామని ఆయన పేర్కొన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.2,00,000/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పధకానికి పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం కు చెందిన ఆర్.సత్యనారాయణ మూర్తి రూ.1,01,116/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో చైత్ర శుద్ధ నవమి రోజున ఆర్.సత్యనారాయణ మూర్తి పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను పిర్వో కొండలరావు అభినందించారు. అదేవిధంగా హైదరాబాదు కు చెందిన పితాని.భాను ప్రకాష్ రూ.1,00,000/- విరాళమును దేవస్థానం సూపరింటెండెంట్ ఐ.వి.రామారావు కు అందజేసి ప్రతీ సంవత్సరము దీనిపై వచ్చు వడ్డీతో డిసెంబర్ 5వ తేదీన అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను సూపరింటెండెంట్ ఐ.వి.రామారావు అభినందించారు.



# మాకవరపాలెం ఎంపీపీకి ఘన సన్మానం



మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండల పరిషత్ అధ్యక్షులు రుత్తల సత్యనారాయణ శనివారం ప్రకృతి వ్యవ సాయ కమిటీ సభ్యుల(జెడ్‌బిఎన్ఎఫ్) బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసరావు, నాయకులు పెట్ల భద్రాచలం, బృందం సభ్యులు పాల్గొన్నారు.

# కరోనా వైరస్ పై అవగాహన

## - న్యూటిషియన్ ఫుడ్ పంపిణీ



అనంతగిరి (విజయభాను న్యూస్) : స్థానిక " సమిద " స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బైబిల్ టేబర్నికల్ చర్చి - అమెరికా వారి ఆర్థిక సహకారంతో, అనంతగిరి , మరియు రావికమతం మండలాల్లో ఎంపిక చేసిన 15 గ్రామాలలో 300 మంది గిరిజన నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు కరోనా వైరస్ పై అవగాహన కల్పించి అనంతరం , పిల్లలకు పండ్లు , పుస్తకములు , మాస్కులు , శానిటైజర్లు, సబ్బులు , వేరుసెనగ, చక్కీలు ఉచితంగా పంపిణీ చేయుట జరుగుచున్నది. కార్యక్రమములో బాగంగా, 2, 3, 4 వతేదీల లో తాటిగూడ, మర్దగూడ , కపటివలస, నడిమి వలస, టోకూరు, చప్పాడి , కోనాపురం , కొత్త లాంగి , బొర్రా మరియు పెదబిడ్డ గ్రామాలలో పిల్లలకు పంపిణీ చేయుట జరిగింది. కార్యక్రమములో పాల్గొన్న కపటివలస గ్రామ సర్పంచ్ శ్రీమతి మరియు జడ్‌పిటిసి దీసరి.గంగరాజు మాట్లాడుతూ 'సమిద ' సంస్థ చేపట్టే కార్యక్రమములను అభినందిస్తూ మరిన్ని గ్రామాలకు సంస్థ కార్యక్రమలను విస్తరించ వలసినదిగా కోరారు. నడిమివలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు మాట్లాడుతూ సమిద సంస్థ నిరుపేద విద్యార్థుల కొరకు చేపట్టే కార్య క్రమములు , అదేవిధంగా విద్యా అభివృద్ధి కొరకు చేపట్టే ప్రత్యామ్నాయ పాఠశాలలు మరియు ఇతర కార్యక్రమాలు పేద విద్యార్థులకు ఎంతో మేలు జరగుచున్నదని తెలియజేశారు.

కార్యక్రమములో ' సమిద ' కార్యదర్శి డి. వీరభద్ర రావు మాట్లాడుతూ దాతలు మరియు ఇతర సంస్థల సహకారంతో పిల్లలలో మరియు పిల్లల ద్వారా వారి తల్లి దండ్రులను చైతన్య పరచి కరోణ మరియు సీజనల్ వ్యాదులపై తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత , పౌష్టికాహారముల యొక్క ప్రాదాన్యత పై అవగాహన కల్పించుట జరుగుచున్నదని తెలియజేశారు. కార్యక్రమములో సంస్థ అద్యక్షులు, పడాల రమణ, కోఆర్డినేటరు దీసరి బుద్ధరాజు, సిబ్బంది దేముడమ్మ,నాగమణి, బిడ్డాప్రసాద్, అప్పలరాజు, సింహాద్రి, కృష్ణ , చంటి తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం వున్న వ్యక్తులకు, పిల్లలకు కృత్రిమ అవయవాలు అందజేత



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ది ఎబిలిటీ పీపుల్, డాబాగార్డెన్స్, విశాఖపట్నం జివిఎంసి సహకారంతో, విశాఖపట్నం ఎంప్లాయిస్ ప్రొవిడెంట్ ఫండ్ కార్యాలయ సిబ్బంది, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం నుండి ఆర్థిక సహకారంతో పాడేరు, అరకు, చోడవరం మరియు ఏలూరు లోగల 15 మంది పిల్లలకు మరియు 6 వైకల్యాలున్న వ్యక్తులకు ప్రత్యేక కుర్చీలు, కృత్రిమ అవయవాలను ముఖ్య అతిధిగా హాజరైన వై. శ్రీనివాస్, అడిషనల్ కమిషనర్, & ప్రాజెక్ట్ డైరెక్టర్, అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భముగా వై శ్రీనివాస్ మాట్లాడుతూ ఎబిలిటీ పీపుల్ వారు చేస్తున్న సేవ లను ఆయన కొనియాడారు. ప్రత్యేక కుర్చీలు, మాడ్యులర్ కిట్ కృత్రిమ అవయవాలు అవ సరం గలవారు ఈ ఫోన్ నంబరుకు 8500365736 సంప్రదించ గలరు.



**గ్రేటర్ విశాఖ వైస్సార్సీపీ నగర అధ్యక్షులు వంశీ అన్నయ్య(ఎమ్మెల్సీ) జన్మదిన వేడుకలలో పాల్గొన్న 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు వంశీ అన్నయ్యను శాలువతో సత్క రించి పుష్ప గుచ్ఛం అంద జేశారు. మరియు ఈ కార్య క్రమంలో సీనియర్ కార్యకర్తలు కండిపల్లి సతీష్ కుమార్, చోల్లంగి శేఖర్, సారిపల్లి వెంకట రమణ,కిలని వెంకటేష్,పల్లా రాధ లక్ష్మి, ఏఎన్.చ్ రాజు,బీచ్ రమణ, డోప్ప సూరి,గౌతమ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.**

# చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం సందర్భంగా అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమం

**చిన్నారి చేత అక్షరాభ్యాసం చేయిస్తున్న 29వవార్డు ఎక్స్ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్**



అక్కయ్యపాలెం, (విజయభాను న్యూస్) : విజ్ఞాన భారతి ఈఎం హై స్కూల్ యాజమాన్యం వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా పాల్గొని చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం సందర్భంగా

అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమం లో స్టేట్ సెక్రటరీ & 29వ వార్డు ఎక్స్ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్ ముందుగా జ్యోతి వెలిగించి తధానంతరం చిన్నారులుతో అక్షర స్వీకారము చేయించారు.

తల్లితండ్రులును ఉద్దేశించి ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ బుద్ధా లక్ష్మి నారాయణ, బొట్ట మల్లి, అరుగుల రాజకుమార్, బొట్ట రాము పాల్గొన్నారు.

# యస్సీ కార్పొరేషన్ ఉద్యోగికి పితృ వియోగం



ఒంగోలు (విజయభాను న్యూస్) : యస్సీ కార్పొరేషన్ ఉద్యోగి రావిపాటి సదాశివరావు తండ్రి రావిపాటి సత్యనారాయణ వయోవృద్ధితో పరమపదించారు. ఆయన వయస్సు 88 సంవత్సరాలు. కాగా సత్యనారాయణ 36 సంవత్సరాలు కో-అపరేటివ్ డిపార్ట్మెంటులో పనిచేసి 1992 రిటైర్మెంట్ తీసుకున్నారు. వీరు యస్సీ కార్పోరేషన్ కు 3 సంవత్సరాలు తన సేవాకాలంలో విదులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు. సత్యనారాయణ మరణవార్త తెలిసి యస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తన సిబ్బందితో కలిసి సత్యనారాయణ పార్థివదేహాన్ని సంధర్శించి నివాళులు అర్పించారు. సదాశివరావు కుటుంభ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. కార్యాలయంలో యస్సీ కార్పోరేషన్ సిబ్బంది మేకల శ్రీను, రాయప్పా, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# 2024 లో టీడీపీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా కృషి చేయాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : 2024 లో టిడిపి అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడమే ద్యేయంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని టిడిపి సినీయర్ నాయకులు , మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు అన్నారు . శనివారం మత్స్యకార గ్రామమైన పూడిమడకలో ఆయన నివాసంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగెశ్వరరావును ఎమ్మెల్యేగా చేయడమే ద్యేయంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయా లన్నారు. వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ టియన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు వెంకటరావు, చోడిపల్లి యర్రయ్యతాత, కాసారపు పోలరాజు, ఉమ్మిడి కొండయ్య, దాసరి శ్రీను, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్ష హాస్పటల్ ప్రారంభం



విశాఖపట్నం, (విజయ భాను న్యూస్) : పాయకరావు పేట నియోజక వర్గం అడ్డురోడ్డు సెంటర్ లో శనివారం డాక్టర్ బి. రాజేష్ కుమార్ "రక్ష "హాస్పటల్ ని మాజీ ఎంపీ జి. వి. హర్ష కుమార్, స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ఎ.పి స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ మరియు సీనియర్ న్యాయవాది బైపా అరుణ్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ రోగులకు ప్రతి రోజు 24 గంటలు అందుబాటు లో వుంటానని తగిన వైద్య సేవలు అందిస్తానని మాట్లాడారు. మాజీ ఎంపీ హర్షకుమార్, స్థానిక ఎమ్మెల్యే గొల్లబాబూరావు, సీనియర్ న్యాయవాది బైపా అరుణ్ కుమార్, జి. వి. ఎమ్. సి. కౌన్సిలర్ కె.వి.ఎన్.శశికళ, న్యాయవాది చిన్నా రావు లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో హాస్పటల్ పెట్టి రోగులకు వైద్య సేవలు అందించటం మామూలు విషయం కాదని గొప్ప పరిణామం అని డాక్టర్ గారి సేవల ను అభినందించారు . డాక్టర్ అందిస్తున్న వైద్య సేవలు ను గ్రామీణ ప్రాంతాలులో వున్న ప్రజలు ఉపయోగిం చుక్లోలని చెప్పారు. . ఈ కార్య క్రమం లో న్యాయవాది జె. సి.రామకృష్ణ. వేంపాడు ఎమ్. పి.టి. సి. కుంచే మధు, డి. హెచ్.పి. ఎస్. నాయకులు ఎం. ఎ రాజు దళిత నాయకులు, పండూరి రామరావు ఉద్యోగ సంఘనాయకులు పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

# రహదారులు నకు నిధులు మంజూరు చేయాలి

## జిల్లా పరిషత్ చైర్మన్‌ని కోరిన అనంతగిరి జడ్పీటీసీ ధీసరి గంగరాజు





రహధారులనకు నిధులు మంజూరుచేయాలని విజ్ఞప్తి చేసిన జెడ్పీ టీసీ గంగరాజు

అనంతగిరి (విజయభాను న్యూస్) : అరకు పర్యటనకు వెలుతూ విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి జల్లిపల్లి .సుభద్ర గారు అనంతగిరి హరితరిసార్ట్స్ లో ఆగి అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు గారితో ఆనంతగిరి మండల సమస్యలపై చర్చించడం జరిగింది

ఈ సందర్భంగా లిజిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ మండలంలో ప్రధాన సమస్యలు రోడ్లు, మంచినీరు వంటి సమస్యలతో ఎదుర్కొంటున్నారు.

మండలంలో జిల్లా పరిషత్ జనరల్ ఫండ్ నిధులతో ఆయా ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు మాట్లాడుతూ చైర్మన్ దృష్టికి మండల సమస్యలు తీసుకు వెళ్ళడం జరిగింది. మండలంలో మంజూరైన రోడ్లు సత్వరమే పనులు ప్రారంభించి సౌకర్యాలు కల్పించాలని, అనంతగిరి మండల పరిధిలో నిమ్మలపాడు నుండి కివర్ల పంచాయతీ బొంగిజ వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని జెండాగరువు నుండి ఊటగెడ్డ గ్రామానికి రోడ్డు నిర్మాణం చేప్పటాలని, లంగుపర్తి పంచాయతీ మెట్టువలస నుండి ఒనుకొండ వరకు రోడ్డు మంజూరు చేయాలని, కొండిభ పంచాయతీ కొండిభ గ్రామంలో తీవ్రంగా మంచినీటి సమస్య ఉన్నది. అలాగే సింగర్బ గ్రామంలో కూడ మంచినీటి సమస్య ఉన్నది.

నిధులు మంజూరు చేయాలని ఆయా ప్రాంతాల్లో చైర్మన్ గా పర్యటించి మా మండల సమస్యలు పరిష్కరానికి కృషి చేయాలని కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతగిరి పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌లి (ఎస్.ఐ) లికె.రాము అనంత గిరి సిపిఎం మండల కార్యదర్శి సోమేల. నాగులు, పాంగి.రవీంద్ర,టూరిజం సూపర్ వైజర్ సత్తిష్, బుద్దురాజు, సుధ,రంజీత్ ఉన్నారు. మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి





పాడేరు (విజయభాను న్యూస్) : స్థానిక డివిజన్ కేంద్రంలో ఉన్న పలు ప్రైవేట్ పాఠశా లల్లో సామూహిక అక్షరా భ్యాస కార్యక్రమం నిర్వహిం చారు. వసంత పంచమి నాడు పురస్క రించుకుని మొదమాంబ, బివికె తదితర ప్రైవేట్ పాఠశాలలలో సామూ హిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథు లుగా స్థానిక శాసన సభ్యులు భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విలువైన విద్య బోధనతో విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని నేటి బాలలే రేపటి పౌరులని విద్య విలువైన సంపద అని కొనియాడారు. అక్షరాస్యత పెంపొందించుకొని నిరక్షరాస్యతను తరిమికొట్టాలని క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థాయిలో విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను మరింత మెరుగు పరచి ఉన్నతస్థాయిలో తీర్చిదిద్దేందుకు పలు మార్పులు చేస్తూ ముందుకు వెళుతుందని తెలిపారు. విద్యా విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మారుస్తూ నాడు-నేడు మనబడి కార్యక్రమంలో మెరుగుపరుస్తూ గిరిజనులకు నాణ్యమైన విద్య బోధన వసతి కల్పిస్తుందని తెలిపారు. స్థానిక ప్రైవేట్ పాఠశాలలో గిరిజనులకు సేవలు అందించే విధంగా మెరుగైన విద్యాబోధన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్రమంత్రి

## అంబలి తాగి, చదువు ను తనిఖీ చేసి, మరుగుదొడ్ల నిర్వహణ చూసి... ఆశ్చర్యపరిచారు

## పాల్గొన్న ఎమ్మెల్యే గణేష్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి , జియన్ ఆర్ తదితరులు



నర్సీపట్నం, (విజయభాను న్యూస్) : బీసీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని బీసీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పించారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. శనివారం నర్సీపట్నం లోని ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆయనకు స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ దంపతులు తమ నివాసం వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ బిసి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అక్కడ పిల్లలకు ఇస్తున్న అంబలి తాగి రుచి చూశారు. అనంతరం పరీక్షలు జరుగుతున్న



నేపథ్యంలో పిల్లలను అడిగి వారి జ్ఞానాన్ని పరీక్షించారు. మరుగుదొడ్ల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టి, రన్నింగ్ వాటర్ ను సైతం తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుమారు 400 మంది విద్యార్థులు ఇక్కడ చదువుకోడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఇక్కడ అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా చర్యలు చేపడతా మన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి , జి ఎన్ ఆర్, కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ, లాయర్ దొర, రూరల్ నుండి గుడివాడ లోవరాజు, కౌన్సిల్ సభ్యులు లగుడు స్వామి తదితరులు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రెడ్డి వివరాలను తెలియజేశారు.

# శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలి

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : శ్మశానవాటికలో అరకొర వసతులతో పార్థీవ దేహాన్ని తీసుకొని వెళ్లే ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. స్థానిక టి డి పి కార్యాలయంలో శనివారం గంటా నూకరాజు మాట్లాడుతూ జననం ఎంత ఆవశ్యమో మరణం కూడా అంత ప్రావీణ్యం సంతరించుకుందని అన్నారు. ఈవిధంగా పార్థీవ దేహానికి అంత్యక్రియలు నిర్వహించే స్థలాన్నే శ్మశానవాటిక అని అంటారని గంటా నూకరాజు తెలియజేసారు. శ్మశానవాటికలో వసతులు అరకొరగా ఉండటంతో అందరూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని గంటా నూకరాజు అన్నారు భీమిలి జోన్ లో ఉన్న1,2,3,4 వార్డులలో ఉన్న అన్ని శ్మశానవాటికలో అసౌకర్యాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎండనుండి రక్షణ కోసం ఎటువంటి షెడ్లు లు గాని, కూర్చోవడానికి అరుగులు గాని లేవని, మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. శ్మశానవాటిక లోపలకు ప్రవేశించేటప్పుడు ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు ఉన్నాయని దీని ద్వారా బాటసారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతీ శ్మశానవాటికకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి ప్రవేశ ద్వారం వద్ద గేటు ఏర్పాటు చేసినట్లయితే సౌకర్యంగా ఉంటుందని అన్నారు.జీ వి ఎం సి మేయర్, కమీషనర్ కలుగచేసుకొని అధికారులకు తగిన సూచనలు ఇచ్చి శ్మశానవాటికలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం శ్రద్ధ తీసుకోవాలనీ గంటా నూకరాజు కోరారు.

# నెహ్రూ యువ కేంద్ర కాకినాడ ఆధ్వర్యంలో యువజన సంఘాల ఏర్పాటు



అన్నవరం (విజయభాను న్యూస్) : నెహ్రూ యువ కేంద్ర కాకినాడ ఆధ్వర్యంలో తుని బ్లాక్ లో గల గ్రామాల్లో యువజన సంఘాల ఏర్పాటు ప్రక్రియ జరుగుతుంది అని నెహ్రూ యువ కేంద్రం సభ్యులు ఎస్. సత్యసూర్య, ఎస్ సాయిబాబు తెలియ చేశారు. యువతను అభివృద్ధి చేయుటకు నెహ్రూ యువ కేంద్రం అనేక కార్యక్రమాలు చేపడుతుంది అని వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని యువజన సంఘాల ఏర్పాటు చేస్తున్నారు. ఆసక్తి ఉన్న వారు వారి గ్రామం నుండి 7 మంది తగ్గకుండా ఒక సంగంగా ఏర్పడి వారి వివరాలు సేకరించి క్లబ్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్లబ్ లో 15 నుండి 29 సంవత్సరాల లోపు వాళ్లు అర్హులు అని క్లబ్ లో అందరి సభ్యులు సమక్షంలో ఒక అధ్యక్షుడు, మరియు ఒక సెక్రటరి ని ఎంచుకొని క్లబ్ ఏర్పాటుకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదే విధంగా యువతకు నెహ్రూ యువ కేంద్రం ద్వారా వచ్చే కార్యక్రమాలు మరియు క్రీడ సామాన్లు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తుని, తొండంగి. కోట నందూరు. మండలాల్లో గ్రామాలకు వెళ్లి యువతకు యువజన సంఘాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించి క్లబ్ లను ఏర్పాటు చేశారు.

# ఆటో కారు ఢీ - ఒకరు మృతి

## మిగతావారికి తీవ్రగాయాలు





అనంతగిరి. విజయభాను న్యూస్, పరిధిలో గల శివలింగపురం సమీపంలో అరకులోయ నుంచి వస్తున్న కారు .విశాఖపట్నం నుంచి వస్తున్న ఆటో ను బలంగా ఢి కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు రి గాయాలు ఒకరు పరిస్థితి విషంకావడంతో 108 వాహనంలో ఎస్.కోట ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. పాలిక అరుణ (36)మహిళా మృతి చెందారు,




# శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాలలో నూతన విద్యార్థిని విద్యార్థుల ఆహ్వాన వార్షికోత్సవం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రామాటాకీస్ దరి శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు శనివారం నాడు స్థానిక కళాభారతి ఆడిటోరియంలో వారి నూతన విద్యార్థిని విద్యార్థుల ఆహ్వాన వార్షికోత్సవము చాలా ఉత్సహాముగ, ఘనముగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రవిశంకర్ వర్మ విచ్చేశారు.కళాశాల విద్యార్థిని విద్యార్థులు కె. చక్రిప్రసాద్, అనిత శెట్టి, వామదేవ రెడ్డి, కె. మనీషా వేడుకను ఆరంచిందగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ టి.ఆర్.ఎస్. వర్మ, ప్రిన్సిపాల్ యస్. నారాయణ మూర్తి, ప్రెసిడెంట్ పి. సత్యన్నారాయణ, అకడమిక్ కో ఆర్డినేటర్ కె. వెంకటేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్స్ యల్. జ్యోత్స్న రెడ్డి, దివ్య, ట్రైనింగ్ & ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఎన్. ఉషారాణి వేదిక వద్ద జ్యోతిని వెలిగించి, వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. కరస్పాండెంట్ టి.అర్.యస్. వర్మ మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్తుకు పాటించవలసిన ముఖ్యంశాలను వివరించారు. దీనిలో భాగంగా చదువుతో పాటు ఏ రంగలలో అయినా అలవరుచుచున్న తమ కళాశాల అధ్యాపకుల కృషిని కొనియాడుతూ తమ కళాశాల విద్యార్థులు రాబోయె కాలంలో బ్యాంకింగ్ రంగాలలో ప్రతిభను కనబరుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ తల్లిదండ్రులకు మరియు చదువుకున్న కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ యస్. నారాయణ మూర్తి మాట్లాడుతూ యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమేనని నేటి యువత నిరుపిస్తున్నారు. సాంకేతికత అవసరత పెరుగుతున్న ఈ రోజుల్లో సాంకేతికత పరంగా నేటి యువత చక్కని ప్రతిభ కనభరుస్తూ సమాజం యొక్క అభ్యున్నతకి, అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. వీటితోపాటు నాయకత్వ లక్షణాలు, సహనం, సమయస్ఫూర్తి మొదలగు అన్ని కళలు అలవర్చుకుంటే భవిష్యత్తులో ఇంక ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మొదటి సంవత్సరం విద్యార్థులకు తెలియజేస్తూ ప్రతి విద్యార్థి సమస్యను చూసి భయపడకుండా దాన్ని ఎలా సరిష్కరించాలో ఆలోచింపజేశారు.

అనంతరం కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు, జానపద నృత్యాలు ఎంతగానో అలరించాయి. ద్వితీయ సంవత్సరం బి.యస్సీ, స్టాటస్టిక్స్ విభాగంలో చదువుతున్న విద్యార్థిని, ఇండియన్ ఐడిల్ ఫైనలిస్ట్ కుమారి షణ్ముఖ ప్రియ ఫ్రెషర్స్ డే వేడుకలలో పాల్గొని, తన గాన మాధుర్యంతో, అందరిని అలరించి వేడుకకు మరింత శోభను చేకుర్చింది.కార్యక్రమంలో భాగంగా చదువులో, అంతర కళాశాలల పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఆనందోత్సాహాల నడుమ ఘనంగ ఫ్రెషర్స్ డే వార్షికోత్సవం జరిగినది.

# ఓటిఎస్ పథకం ఎంతో ఉపయోగం



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ఓటిఎస్ పథకం ఎంతో ఉపయోగమని, ఆ భూమి మీద లబ్ధిదారులు సర్వ హక్కులు కలిగి ఉంటారని ఎంపీటీసి లాలం శ్రీను అన్నారు. శనివారం సచివాలయంలో ఓటిఎస్ పథకానికి లబ్ధిదారులు నగదు చెల్లించారు . ఈ కార్యక్రమంలో మహిళలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





విశాఖ వ్యాలీ పాఠశాల అభివృద్ధిపై జిల్లాకలక్టర్ డా.ఎ.మల్లిఖార్జున. పలు సూచనలు చేశారు. శనివారం ఉదయం కలక్టరు పాఠశాల అభివృద్ధి పై కమిటీ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భముగా కలక్టరు పాఠశాల అభివృద్ధి, విస్తరణ కు సంబంధించిన విషయాల పై చర్చించారు.ఈ సమావేశంలో జాయింట్ కలక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి, జి.వి.ఎం.సి కమిషనర్ లక్ష్మిషా, వి.ఎమ్ఆర్డిఎ కమిషనరు కె.వెంకటరమణ రెడ్డి, డి.ఇ.ఓ చంద్రకళ, ప్రిన్సిపల్ డా. ఈశ్వరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న ను దర్శించుకున్న పలువురు ప్రముఖులు





సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించు కున్నారు.
రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ ఐ టీ డీ ఏ ప్రాజెక్టు ఆఫీసర్ గోపాల కృష్ణ రొనంకి సతీ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయ బద్దంగా స్వాగతం పలుకగా అంతరాలయంలో పూజలు అనంతరం కప్పస్థంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకోగా వీరికి వైదికులు బేడా మండపంలో వేద ఆశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ప్రభుత్వాన్ని అస్థిర పరచడానికి చంద్రబాబు కుట్రలు చేస్తున్నాడు

- చంద్రబాబు అధికారం పోయాక కిందిస్థాయికి పతనయ్యాడు
- బాబుపై మరోసారి మండిపడ్డా విజయసాయిరెడ్డి.
- కాపు ఉద్యమ కారులపై కేసులు ఎత్తివేత
- రాష్ట్రంలో 94% మందికి రెండు డోసుల టీకా
- పిల్లల ఆరోగ్యానికి జగన్ ప్రభుత్వం భరోసా
- ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై స్పందించిన ఎంపి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రతి పక్ష చంద్రబాబునాయుడు జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నడని వైఎస్సార్ సిపి పార్లమెంటరీ నాయకుడు,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.పలు అంశాలపై శనివారం విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. "చంద్రబాబూ తప్పు మీద తప్పు చేస్తున్నావు, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ఈ రెండున్నరేళ్లలో డబ్బు వెదజల్లావు, ఎక్కడ చిన్న పొగ లేచినా నిప్పు రాజేయాలని చూస్తున్నావు, సుపారీ మీడియా ద్వారా ఏదో జరగబోతుందని ఉద్రిక్తతలు రెచ్చగొడుతున్నావు, చివరకు బొక్కబోర్లా పడేది నువ్వే" అంటూ చంద్రబాబుని హెచ్చరించారు. ప్రతిపక్ష చంద్రబాబు అధికారం పోయాక కింది స్థాయికి పతనమయ్యాడని,అతనిని ఓడిస్తే ప్రజలది తప్పంటాడు, పేదల కోసం పెట్టిన సంక్షేమ పథకాలను ఆయన ప్రశ్నిస్తాడు, వాటని ఎలాగైనా అడ్డుకోవాలని చూస్తాడని మండిపడ్డారు. సంస్కారం లేని భాషను వ్యవస్థీకృతం చేశాడన్న ఆయన... చంద్రబాబు మార్క్ బూతులతో విర్రవీగే వారంతా ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

అప్పటి ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పబ్లిసీటీ క్రేజ్ వల్లనే గోదావరి పుష్కరాల్లో 30మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతే,జుడిషియల్ కమిషన్ వేశారని చెప్పారు. ఆ జుడిషియల్ కమిషన్ చివరకు ఏం తేలింది? చనిపోయినవారి తొందరపాటు వల్లనే దుర్ఘటన జరిగిందని చంద్రబాబు 'కోరుకున్నట్టే' నివేదిక వచ్చిందని చెప్పారు. నిజాయితీలేని నిర్ధారణ కమిటీలతో ఏం చెప్పిస్తావో తెలియదా చంద్రబాబూ? అంటూ ఎద్దేవా చేశారు.

మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ అని తుఫాను ఎదురొచ్చినా తలవంచని తత్వం ఆయనదని కొనియాడారు. ఏ సంఘటన జరిగిన బాధితులకు సాయపడేందుకు దేనికైనా సాహసిస్తారని చెప్పారు.. "ముద్రగడ పద్మనాభంతో సహా కాపు ఉద్యమకారులపై కేసుల ఉపసంహరణను గత ప్రభుత్వం చేసిన కక్ష పూరిత తప్పును సరిదిద్దడంగా భావిస్తారాయన" అని అన్నారు. దేనిని ఓట్ల కోణంలో చూడరని ఆయన వెల్లడించారు.

రాష్ట్రంలో 18 ఏళ్ల పైబడిన వారిలో 94 శాతం మందికి కోవిడ్ రెండు డోస్‌ల వ్యాక్సినేషన్ పూర్తయిందన్నారు.ఈ నెలాఖరుకల్లా 100 శాతం పూర్తికానుందని చెప్పారు. ఇంత పెద్ద మొత్తంలో వ్యాక్సినేషన్ జరగడం వల్లే ఇతర రాష్ట్రాల కన్నా మన రాష్ట్రంలో కోవిడ్ లక్షణాల తీవ్రత, మరణాల శాతం చాలా తక్కువగా ఉందని వెల్లడించారు.

చిన్నారుల్లో శారీరక లోపాలు, అనారోగ్య సమస్యలను ప్రాథమికదశలోనే గుర్తించి వారికి భరోసా ఇచ్చే కార్యక్రమానికి జగన్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన చెప్పారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి 18ఏళ్ల పిల్లల వరకు వైద్య పరీక్షలు నిర్వహించి.. వారిలో అనారోగ్య సమస్యలు గుర్తించి, ఉచిత వైద్యం అందిస్తోందని ఆయన వెల్లడించారు.

రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన వెల్లడించారు. విశాఖలో ఈతకొలను, కర్నూలులో సింథటిక్ టర్ఫ్ ఫుట్ బాల్ కోర్ట్, కడపలో 400మీటర్ల సింథటిక్ ట్రాక్, నెల్లూరులో 400మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ ఏర్పాటుకు ఏపీ క్రీడా ప్రాధికారసంస్థ ప్రతిపాదనలు చేసిందని ఆయన గుర్తు చేశారు.

సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 9వ తేదీన విశాఖపట్నం వస్తున్నారని చెప్పారు. శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ ఆహ్వానం మేరకు.. నగరంలోని చినముషిడివాడ శారదా పీఠం వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు.

# టీమ్‌ఇండియా మిడిలార్డర్‌ని త్వరగా బలోపేతం చేయాలి : అజిత్ అగార్కర్




ఇంటర్నెట్ డెస్క్ : వీలైనంత త్వరగా టీమ్‌ఇండియా మిడిలార్డర్ బ్యాటింగ్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మాజీ పేసర్ అజిత్ అగార్కర్ అభిప్రాయపడ్డాడు. 2023 వన్డే ప్రపంచకప్ ప్రారంభానికి చాలా తక్కువ సమయం ఉందని, ఆలోపు జట్టులో ఎవరెవరు ఏయే స్థానాల్లో ఆడాలనే విషయంపై ఓ నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నాడు. 'జట్టులో ఎవరెవరు ఏయే స్థానాల్లో ఆడాలనే విషయంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. ఒకవేళ కేఎల్ రాహుల్‌ని మిడిలార్డర్‌లో ఫిక్స్ చేయాలనుకుంటే.. వచ్చే వన్డే ప్రపంచకప్ వరకు అతడిని అదే స్థానంలో కొనసాగించాలి. అప్పుడే మిగతా ఆటగాళ్లు ఏ స్థానాల్లో ఆడాలనే విషయంపై స్పష్టత వస్తుంది. ప్రస్తుతం 4, 5, 6 స్థానాల్లో ఎవరిని ఆడించాలనే విషయంపై కొంత గందరగోళం నెలకొంది. ధాటిగా ఆడగల ఆటగాళ్లతో వాటిని భర్తీ చేయాలి' అని అజిత్ అగార్కర్ సూచిం చాడు. 2023 వన్డే ప్రపంచ ˘కప్‌నకు భారత్ ఆతిథ్యమివ్వనుంది. దీంతో సహజంగానే టీమ్‌ఇండియాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

**రోహిత్ రాకతో జట్టు మరింత బలోపేతమైంది..**

'సొంత గడ్డపై భారత్‌ని ఓడించడం ఏ జట్టుకైనా సవాలే. కెప్టెన్ రోహిత్ శర్మ రాకతో టీమ్‌ఇండియా మరింత బలోపేతం అయ్యింది. వెస్టిండీస్‌తో జరుగనున్న వన్డే సిరీస్‌లో భారత్ ఫేవరెట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు' అని అగార్కర్ అన్నాడు. ఆదివారం (ఫిబ్రవరి 6న) భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య తొలి వన్డే ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. టీమ్‌ఇండియా పూర్తి స్థాయి వన్డే కెప్టెన్‌గా రోహిత్ శర్మ బాధ్యతలు చేపట్టాక జరుగనున్న తొలి వన్డే సిరీస్ ఇదే కావడం విశేషం.

# సినిమాలు చేయనని జోక్ చేశా.. మండిపడుతున్న నెటిజన్లు

2022. ఇదే నా చివరిది. ఇకపై సినిమాలు చేయను' అంటూ నటుడు రాహుల్ రామకృష్ణ (Rahul ట్వీట్ సోషల్‌మీడియాలోనే కాదు, చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్ అయింది. తాజాగా దీనిపై రామకృష్ణ స్పందించాడు. "జోక్ చేశానంతే. భారీ రెమ్యునరేషన్, విలాసవంతమైన జీవితం, ఎన్నో ప్రయోజనాలు వస్తుంటే ఎందుకు కాలదన్నుకుంటాను. నేను రిటైర్మెంట్ ప్రకటించానని నా స్నేహితులు ఫోన్ చేసి మరీ చెప్పటం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది" అని రాహుల్ రామకృష్ణ ట్వీట్ చేశారు. అయితే, ఆయన ట్వీట్‌పై నెటిజన్ల మండిపడుతున్నారు. 'అసలా ట్వీట్ ఎందుకు పెట్టాలి? ఇప్పుడు జోక్ అని ఎందుకు అనాలి', 'కామెడీ సినిమాల్లో చెయ్ అన్నా. ట్విటర్‌లో కాదు' అంటూ వరుస కామెంట్లు పెడుతున్నారు. 'అర్జున్‌రెడ్డి' విజయం తర్వాత వరుస ప్రాజెక్ట్‌లు ఓకే చేస్తూ ఆయన కెరీర్‌లో దూసుకెళ్తున్నారు.




రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్'లోనూ ఆయన ఓ రోల్ పోషించారు.

# నిరాటంకంగా రాజ్యసభ సమావేశాలు



దిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు నిరాటంకంగా సాగుతున్నాయి. సభ్యుల నుంచి ఎలాంటి ఆందోళనలు, వాయిదాలు లేకపోవడం తో తొలివారం రాజ్యసభలో 100శాతం ఉత్పాదకత నమోదైంది. దీనిపై ఛైర్మన్ వెంకయ్యనాయుడు సంతృప్తి వ్యక్తం చేస్తూ సభ్యులను అభినందించారు. ఇదే ఉత్సాహంతో బడ్జెట్ సమావేశాల్లో మిగతా రోజులు, భవిష్యత్తులో జరగబోయే సమావేశాల్లోనూ చర్చలు జరపాలని కోరారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ తర్వాత ఫిబ్రవరి 2న రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ కోసం మొత్తం 12 గంటలు కేటాయించగా.. ఇప్పటివరకు 7 గంటల 41 నిమిషాల ధన్యవాద తీర్మానంపై చర్చించారు. 26 మంది సభ్యులు మాట్లాడారు. వచ్చే మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధన్యవాద తీర్మానంపై ప్రసంగించే అవకాశమున్నట్లు రాజ్యసభ సెక్రటేరియట్ వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాత కేంద్ర బడ్జెట్ 2020పై రాజ్యసభ చర్చించనుంది. ఇందుకోసం 11 గంటలు కేటాయించగా.. వచ్చే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌పై ప్రసంగించ నున్నారు.

# 7.9 శాతానికి తగ్గిన పాజిటివిటీ రేటు..



దిల్లీ: దేశంలో కరోనా మహమ్మారి అదుపులోకి వస్తోంది. కొత్త కేసులు, పాజిటివిటీ రేటు తగ్గుతుండటం ఊరట కలిగిస్తోంది. తాజాగా 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 16.03లక్షల మంది కరోనా పరీక్షలు చేయించుకోగా.. 1,27,952 మందికి వైరస్ నిర్ధారణ అయ్యింది. క్రితం రోజు నమోదైన కేసులతో పోలిస్తే ఈ సంఖ్య 14శాతం తక్కువ. ఇక పాజిటివిటీ రేటు కూడా 9.2శాతం నుంచి 7.9 శాతానికి దిగొచ్చింది.

**3 శాతానికి యాక్టివ్ కేసులు..**

కొత్త కేసులు తగ్గుముఖం పట్టడంతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య కూడా దిగి వస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 13.31లక్షల మంది వైరస్‌తో బాధపడుతుండగా.. క్రియాశీల రేటు 3.16శాతంగా ఉంది. ఇక, 24 గంటల వ్యవధిలోనే 2,30,814 మంది వైరస్ నుంచి కోలుకున్నారు. ఇప్పటివరకు 4.02కోట్ల మంది కరోనాను జయించగా.. రికవరీ రేటు 95.64శాతానికి చేరింది.

**వెయ్యికి పైనే మరణాలు..**


ఇక మరణాల సంఖ్య మాత్రం ఎక్కువగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. గత కొద్ది రోజులుగా కొన్ని రాష్ట్రాలు మరణాల నమోదును సవరిస్తుండటంతో ఈ సంఖ్య ఎక్కువగా ఉంటోంది. తాజాగా 1059 మరణాలు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ గణాంకాలు వెల్లడించాయి. 595 మరణాలు ఒక్క కేరళలోనే నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా సవరించిన మరణాలే కావడం గమనార్హం. మహమ్మారి దేశంలోకి ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకు 5,01,114 మందిని పొట్టనబెట్టుకుంది.

**169కోట్ల డోసుల పంపిణీ..**

మరోవైపు దేశంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది. శుక్రవారం దేశవ్యాప్తంగా 47,53,081 మందికి టీకాలు అందజేశారు. ఇప్పటివరకు 168.98కోట్ల డోసులను పంపిణీ చేసినట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది.

# ఘనంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు

● పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు పార్టీ నాయకులు ● పలుచోట్ల సామాజిక కార్యక్రమాలు, అన్నదానాలు










విశాఖపట్నం (విజయభాను న్యూస్) :స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖ నగర అధ్యక్షుడువంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు నగరంలో పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. పార్టీ అభిమానులు కార్యకర్తలు ముఖ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో ఉన్న పలువురు పెద్ద నాయకులు వంశీకృష్ణ శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఈ వేడుకలకు హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు అభిమానులు కార్యకర్తల ఆనందోత్సాహాల నడుమ పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన నివాసం వద్ద రక్తదాన శిబిరం జరిగింది. శాసనమండలి సభ్యులు వరుధ కళ్యాణి, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు, బెహరా భాస్కరరావు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, ప్రముఖ వ్యాపారవేత్త బోకం శ్రీనివాస్, విశాఖపట్నం జిల్లా ఫోక్సో కోర్టు స్పెషల్ పి పి కరణం కృష్ణ, వైకాపా మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, 14 వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు, సూరిశెట్టి లక్ష్మణ్, రాష్ట్ర జిల్లాలు కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ రాష్ట్ర , జిల్లా కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మరియు జిల్లాలోని ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.







## ఒకే రోజు 40 బజాజ్ చేతక్ ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్లను డెలివరీ చేసిన వరుణ్ మోటార్స్



విశాఖసిటీ (విజయభాను న్యూస్): బజాజ్ ఆటో వారి సరికొత్త చేతక్ ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్లను ఒకే రోజు 40 వాహనాలను డెలివరీ చేస్తూ కార్యక్రమాన్ని వరుణ్ మోటార్స్ వారు ఘనంగా నిర్వహించారు.

వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్ మరియు మేనేజింగ్ డైరక్టర్ వరుణ్‌దేవ్ చేతుల మీదుగా 40 వాహనాల డెలివరీ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ప్రభు కిషోర్ మాట్లాడతూ, ఒకే రోజు 40 చేతక్ స్కూటర్లను డెలివరీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. దేశంలో భగ్గు మంటున్న పెట్రోల్ ధరలతో ఎక్కువ మంది పర్యావరణానికి అనుకూలమైన ఎలక్ట్రికల్ వాహనాల వైపు దృష్టి మళ్ళిస్తున్నారని, ఈ క్రమంలో గతంలో ఫ్యామిలీ స్కూటర్‌గా ప్రసిద్ధి చెందిన బజాజ్ వారి చేతక్ స్కూటర్‌ని కొత్త మార్పులో ఎలక్ట్రిక్ వాహనంగా రూపొందించారని, ఈ స్కూటర్‌తో బజాజ్ ఎలక్ట్రిక్ రంగంలో ప్రవేశించిందని తెలిపారు.


వరుణ్‌దేవ్ మాట్లాడుతూ, బజాజ్ చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్‌కి కస్టమర్ల నుండి అనూహ్యమైన స్పందన లభించిందని, బజాజ్ చేతక్ ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్, ఇతర ఎలక్ట్రిక్ వాహనాల కంటే ఒక ఫుల్ ఛార్జ్‌లో అత్యధికంగా 90 కి.మీ. నడుస్తుందని, 5 గంటల్లో 100శాతం ఛార్జ్ అవుతుందని, క్విక్ ఛార్జ్ సపోర్టు కూడా ఉందని, కేవలం 60 నిముషాలలో 25శాతం ఛార్జ్ అవుతుందని, వాహనానికి 7 సం.ల/70000 కి.మీ.ల వారంటీని (ఏది ముందు అయితే అది), బ్యాటరీకి 3 సం॥ల/50000 కి.మీ.ల వారంటీని (ఏది ముందు అయితే అది) అందిస్తున్నామని, స్టీల్ బాడీ, ఎల్ఇడి హెడ్ ల్యాంప్స్, ఎల్ఇడి ఇండికేటర్స్ వంటి సుగుణాలు కలవని తెలిపారు. ఈ కార్య క్రమంలో వరుణ్‌బజాజ్ సిఇఓ శ్రీనివాస్, చేతక్ ఏరియా సేల్స్ మేనేజర్ గోపాల్, వరుణ్ సిబ్బంది మరియు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## జివియంసి కమిషనర్ లక్ష్మీశా ని కలిసిన కె.కె రాజు



కార్పొరేషన్ (విజయభాను న్యూస్): జివిఎంసీ కమిషనర్ లక్ష్మీశా ని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గల పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు పై చర్చించారు. ముఖ్యంగా నియోజక వర్గం లో గల కొండవాలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కె.కె రాజు కమిషనర్ కి కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.











VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com